WP. NO. 15970/2008

ర.క.నెం. 397/04 (బి)

రెవిన్యూ డివిజనల్ కార్యాలయము,
జంగారెడ్డిగూడెం, తేది.28.7.04.

షోకాజ్ నోటీసు

విషయం :- అసైన్‌మెంట్ – ప.గో.జిల్లా – జంగారెడ్డిగూడెం డివిజన్ – జీలుగుమిల్లి మండలం – దర్భగూడెం గ్రామము – యల్.టి.ఆర్.భూములు – యస్.ఆర్.నెం.411/99 లో ఎ 67.10 సెంట్లు – తపస్సివారిగూడెం గ్రామస్తులకు అసైన్‌మెంట్ పట్టాలు మంజూరు చేయుట గురించి.

సూచిక :- 1. శ్రీ మండల రెవిన్యూ అధికారి, జీలుగుమిల్లి వారి ర.క.నెం. 310/2003 (ఎ) తేది. 5.11.03.

2. జీలుగుమిల్లి మండలములోని దర్భగూడెం పంచాయితీ పరిధిలోని పాత పండువారిగూడెం , పాత చీమలవారిగూడెం, తపస్సివారిగూడెం మరియు లక్ష్మీపురం అను 4 శివారు గ్రామల గిరిజనులు పెట్టుకొన్న మహజర్ ఫిర్యాదు, తేది. 21.7.04.

పైన తెల్పన 1 వ సూచిక ద్వారా జీలుగుమిల్లి మండల రెవిన్యూ అధికారి వారు ది. 5.11.03 వ తేదినాడు 18 మందికి యల్.టి.ఆర్.హిట్ అయిన భూములైన యస్.ఆర్.నెం. 411/99 కు సంబంధించిన ర.స.నెం. 344 లోని 67-10 సెంట్లు భూములకు దర్భగూడెం పంచాయితీ పరిధిలోని లక్ష్మీపురం శివారు గ్రామంలోని 4 గురు గిరిజనులకు, పాత పండువారిగూడెం శివారు గ్రామంలోని 4 గురు గిరిజనులకు, పాత చీమలవారిగూడెం శివారు గ్రామంలోని ఒక గిరిజనుడునకు వెరశి 18 మంది గిరిజనులకు అసైన్‌మెంట్ పట్టాలు మంజూరు చేసి జారీ చేసియున్నారు.

పైన మంజూరు చేసిన పట్టాలు ఈ దిగువ తెల్పున కారణముల దృష్ట్యా

1. భూమిలేని గిరిజనులు జాబితా తయారుచేసిన గ్రామములో అర్హులైన వారిని ఎ-1 నోటీసు ద్వారా గుర్తించకుండా లబ్ధిదారులకు పట్టాలు మంజూరు చేసినందుకుగాను.
2. లబ్ధిదారుల జాబితాను ఎసైన్ మెంట్ కమిటి ముందు పెట్టకుండా ఎసైన్ మెంట్ కమిటి ఆమోదము లేకుండా పట్టాలు మంజూరు చేసియున్నందున.
3. భూమిలేని గిరిజనులకు పట్టాలు మంజూరు చేయకుండా, ప్రస్తుత భూమి వున్న గిరిజనులకు అధికారుల ఆమోదము పొందకుండా భూమిని మంజూరు చేసినందుకు గాను.

పైన తెల్పిన కారణముల వలన మీకు మంజూరు చేసిన పట్టా అసైన్‌మెంట్ రూల్స్‌కు వ్యతిరేకముగా చేసినందున మీ పట్టాను ఏల రద్దు పరచకూడదో తెలియజేయుచూ, ఈ నోటీసు అందిన వారం దినములలోగా తెలియజేయవలెను. లేని యెడల మీ వద్ద ఎటువంటి ఆధారము లేదని గ్రహించి మీకు మంజూరు చేసిన పట్టారద్దు పరచబడును.

రెవిన్యూ డివిజనల్ అధికారి,
జంగారెడ్డిగూడెం.

28/7/04

కు,
శ్రీ/శ్రీమతి .....
తండ్రి .....
గ్రామం.....

నందలి నకలు ప్రతి శ్రీయుత ప.గో.జిల్లా సంయుక్త కలెక్టరు,ఏలూరు వారికి సమర్పించడమైనది.
నందలి నకలు శ్రీ మండల రెవిన్యూ అధికారి, జీలుగుమిల్లి వారికి మీరు ఈ నోటీసులు మండల రెవిన్యూ ఇనస్పెక్టర్ ద్వారాప్రతులు జరిపి సంబంధిత పంచాయితీ సెక్రటరీ కూడా తెలియజేసి సంతకములు చేయించితిప్పి పంపించగలరు.